بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hadhrat Khalifatul Masih V 11.8.2017 (TELUGU)**

## శాంతియుత సమాజము గురించి అహ్మదీయులమైన మనము ప్రపంచానికి చెప్పచున్నప్పుడు మనము కూడ మన ప్రతి విషయములో, సమాజములో శాంతిని స్థాపించుటకు కృషి చేయవలెను.

*హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 11.8.2017 తేదీన బైతుల్ ఫుతూహ్ మోర్డన్, లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ఉపదేశించిరి.

తనను తాను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం బైఅత్‌లో చేర్చిన ప్రతి అహ్మది ప్రవర్తన, విద్యా, విశ్వాస మెరుగుతనము కొరకు ఒక ప్రతిజ్ఞ చేయును. అల్లాహ్ తఆలా నేటి కాలములో మనకు ఎమ్.టి.ఏ. అను వరమును ప్రసాదించెను. జమాఅత్ కార్యక్రమాలు, సభలు, ఖుత్బాలు అన్నిటి కంటే ముఖ్యంగా ప్రపంచ బైఅత్‌లో ఎమ్.టి.ఏ., ఇంటర్నెట్ ద్వారా లక్షలాది అహ్మదీయులు పాల్గొంటారు. కనుక జన్మతః అహ్మదీ అయినను లేదా తాను స్వయముగా బైఅత్ చేసి అహ్మదియ్యత్‌లో చేరినను బైఅత్ ప్రతిజ్ఞ నాకు తెలియదని అనలేడు.

బైఅత్ చేసిన తరువాత దాని వివరములను మనము తెలుసుకోవలసిన, బైఅత్ ప్రతిజ్ఞను గుర్తుంచుకోవలసిన అవసరమున్నది. బైఅత్ నియమములలో ప్రస్తావించిన ప్రవర్తనల మెరుగు నియమములను గుర్తుంచుకొన్నచో మన ప్రవర్తనల విలువ, సమాజ సంబంధముల వ్యాపార సమస్యలు, రోజువారీ లావాదేవీలు, గృహ, సంసార సమస్యలన్నిటిలో అసాధారణ మెరుగు, ప్రగతి ఏర్పడవచ్చును. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం మనలో చూడదలచిన విలువ నుండి మనలోని చాలా మంది ఇంకా దూరమున్నాము. తమ బైఅత్ నియమములలో దీని గురించి వారు సూచించిన విషయములలోని కొన్ని ఇట్లు గలవు. ఉదా॥

అసత్యమాడకూడదు, దౌర్జన్యము చేయకూడదు, తుచ్ఛ కోరికలకు లొంగకూడదు, ప్రజలకు సాధారణంగా, ముస్లిములకు ప్రత్యేకంగా తమ మానసిక ఉద్రేకముల వలన చేతి లేదా నాలుకతో బాధ కలిగించకూడదు, గర్వ పడకూడదు, నిరాడంబరత అవలంభించవలెను, సత్ప్రవర్తనలను సదా ప్రదర్శించుచు జీవితము గడపవలెను. ప్రజలకు లబ్ది కలిగించుటకు ప్రయత్నించవలెను.

నేను చెప్పినట్లు మనమీ విషయముల వైపు దృష్టి సారించినచో మనము తమ ప్రవర్తనల విలువను పెంచుకోవచ్చును. కాని మనము ఆత్మ పరిశీలన చేసుకున్నచో బైఅత్ ప్రతిజ్ఞలోని ఈ విషయములను పాటించని ఒక విచారించదగ్గ సంఖ్య గలదు. మనము స్వయముగా తమ హక్కులను త్యాగము చేసి లేదా తమను తాము బాధ కలిగించుకొని తమ గొప్ప ప్రవర్తనలను అవలంభించవలసి వచ్చే స్థితిని ఎదుర్కోనంత వరకు ఆయా ప్రవర్తనలను అవలంభించవలెనని, ఇలా చేయనివారు చాలా దౌర్జన్యము చేయువారని మనము చాలా గట్టిగా ప్రకటింతుము. కాని ఈ పరిస్థితులతో మనము నేరుగా ప్రభావితమైనప్పుడు మనలోని అధికులు ఈ ప్రవర్తనలను మరచిపోతారు. న్యాయవ్యవస్థలో కొన్ని సమస్యలు నా ముందుకు వస్తూవుంటాయి. సత్యా, అసత్యాలను నిరూపించుటకు, హక్కులు పొందుటకు ఎంత మొండిగా వ్యవహరిస్తారంటే ఆశ్చర్యము కలుగును. దైవభీతికి అహ్మదీ న్యాయవాదులతో పాటు ఇరుపక్షము వారు తమ స్వార్థములను వీడి బైఅత్ ప్రతిజ్ఞకు ప్రాధాన్యతనివ్వవలెను. ఇటువంటి స్థితిలో ఒక విశ్వాసి వివాదములను పొడిగించే బదులు, తమ మొండితనమును ప్రదిర్శంచేబదులు అల్లాహ్ తఆలా ప్రీతి కొరకు, తమలో మృదుత్వమును పుట్టించుకొని జమాఅత్ వ్యవస్థ లేదా న్యాయవ్యవస్థలో తమ సమస్యలను ప్రవేశపెట్టవలెను. మేము పరస్పరం సోదరులమైనందున ఈ అపోహలను లేదా సక్రమ, అక్రమ ఫిర్యాదులను వీడి పరస్పరం ప్రేమానురాగముతో జీవితమును గడుపుటకు ప్రయత్నించవలెను.

కాని హక్కు పొందువారు హక్కు చెల్లించువారు ఇరువురు మొండితనమును ప్రదర్శించినచో జమాఅత్

వ్యవస్థ లేదా న్యాయ వ్యవస్థ లేదా దేశ న్యాయ వ్యవస్థ కూడ అనగా ఇవన్ని న్యాయమైన తీర్పులెన్ని చెప్పినా సమస్య ముగిసిపోదు. హక్కు చెల్లించవలసిన వ్యక్తి కొన్ని సార్లు హక్కు హరించును, హక్కు చెల్లించడు లేదా తీర్మానమును అంగీకరించడు లేదా మాపై చాలా దౌర్జన్యము జరిగినది, మీరు స్వయముగా ఈ సమస్యను పరిశీలించగలరని నాకు వ్రాస్తారు. ఈ ఫిర్యాదులు ఎన్నడు అంతము కానేకావు.

వివాదములను ఉత్తమ రీతిలో పరిష్కరించదలచినచో మనము మొండితనమును వీడవలెను. కొన్ని సార్లు హక్కు యున్నను వివాదములను అంతము చేయుటకు ఆ హక్కును ఇచ్చి పుచ్చుకొనుటకు ఎదుటి వ్యక్తికి సౌకర్యము కల్పించవలెను. మరి కొన్ని సార్లు హక్కును వీడవలసి వచ్చును కూడ. దీని గురించి అల్లాహ్ తఆలా మనకు సూచించుచు ఇట్లనెను. وَاِنۡ کَانَ ذُوۡ عُسۡرَۃٍ فَنَظِرَۃٌ اِلٰی مَیۡسَرَۃٍ ؕ وَ اَنۡ تَصَدَّقُوۡا خَیۡرٌ لَّکُمۡ اِنۡ کُنۡتُمۡ تَعۡلَمُوۡنَ ఎవరైనా విపత్కర స్థితిలో మీ వద్దకు వచ్చినచో అతనికి సామర్థ్యము ఏర్పడునంత వరకు అవకాశము కలిగించవలయును. మీరు మీ అప్పులను క్షమించివేసినచో ఇది మీ కొరకు ఎంతో ఉత్తమము. మీరు వివేకులైనచో మీపై కూడ విపత్కరమైన ఇటువంటి పరిస్థితులు రావచ్చునని తెలుసుకోవలెను. అన్నిటి కంటే ముఖ్యమైనదేమనగా అల్లాహ్ తఆలా మనకు మన అనేక విషయములలో వెసులుబాటు కల్పించును. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ తఆలా మన సమస్యలలో శిక్షించదలచినచో మనకెలాంటి శరణము లభించదు. కనుక మనము పరస్పర సమస్యలలో మృదువుగా, సౌకర్యవంతముగా వ్యవహరించవలసిన అవసరము గలదు. ఇదొక ప్రాథమిక మార్గదర్శనము. రోజువారీ సమస్యలలో కూడ, వ్యాపార సమస్యలలో కూడ, అప్పులు ఇచ్చిపుచ్చుకొనుటలో కూడ ఈ విషయములను సదా గుర్తుంచుకోవలెను. ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ విశ్వాసులకు పదే పదే ఇట్లు సూచించెను. మీరు ప్రపంచములో దయా,కరుణతో ప్రవర్తించుము. తద్వారా అల్లాహ్ తఆలా కూడ ఆకాశమున మిమ్ములను కరుణించును. మన లెక్కలు కూడ ఒక రోజు చేయబడునని మనము సదా గుర్తుంచుకోవలెను. న్యాయము ప్రకారము మాత్రమే అల్లాహ్ తఆలా లెక్క చేయదలచినచో చాలా కష్టమగును. అల్లాహ్ తఆలా కరుణ, క్షమాగుణమును ఆకర్షించుటకు మనము ఇహలోకములో మన సమస్యలలో పరస్పరం కరుణ, దయాగుణముతో వ్యవహరించవలెను. కఠినముగా, మొండిగా కేవలం తమ హక్కుల పట్ల మాత్రమే ఆలోచించకూడదు.

పవిత్ర ఖుర్ఆన్ ఈ సువర్ణ సూత్రమును గుర్తుంచుకొన్నచో, ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశమును మన ముందుంచుకొన్నచో ఒక శాంతియుత సమాజము ఏర్పడును. వ్యాకులతలు వ్యాపించవు. ద్వేషములు చాలా కాలము వరకు కొనసాగవు. వివాదములను పరిష్కరించే సంస్థలకు ఇబ్బంది కలుగదు. తద్వారా వారు వివాదములను పరిష్కరించే బదులు నిర్మాణాత్మక ప్రణాళిక రచించగలరు. నా సమయము కూడ ఈ అనవసర కార్యములలో వృథా కాదు. కొన్ని సార్లు సమస్యలను పరిశీలించి నేను కూడ సమాధానమిస్తాను. కాని వారికిష్టమైన సమాధానము కానిచో తమ మాటపై మొండితనము చూపుతారు. మేము సత్యముపై యున్నాము, మాకు అనుకూలంగా తీర్పు వెలువడవలెనని, ఎదుటి వ్యక్తికి ఎలాంటి సౌకర్యము కల్పించమని మొండిగా వ్యవహరిస్తారు. స్పష్టముగా నేను వ్రాసినను మేము మా సమస్యల గురించి వ్రాసియుంటిమి, మేము సత్యముపై యున్నాము, ఈ తీర్మాణమును మరల పరిశీలించగలరు, మాకు మా హక్కు ఇప్పించగలరని మొండితనముతో మూడు, నాలుగు నెలలకు వ్రాయుచు యుందురు.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఒక వ్యక్తి తన హక్కు గలదని భావించినప్పుడు అతనికి వ్యతిరేకంగా తీర్పు జరిగినచో ఇందుకు న్యాయవ్యవస్థ లేదా న్యాయమూర్తిని నిందించకూడదు. ఇలా ఆరోపించుట కొందరికి అలవాటగును. ఏదేని తీర్పులో అనుమానము యున్నచో లేదా రెండవ వ్యక్తి తీర్పు పట్ల సందేహము భావించినచో ఒక వ్యక్తి కోరినచో కొన్ని సార్లు ఫైలు తెప్పించి నేను కూడ పరిశీలిస్తాను. కాని తీర్పులు చాలా వరకు సరిగ్గానే యుండును. అపోహల వలన మాత్రమే అనుమానాలు, సందేహాలు మనసులో కలుగును. కనుక అపోహ నుండి దూరముండవలెను. అపోహ వలన దుష్టత్వ ద్వారమొకటి తెరుచుకొనును. న్యాయవ్యవస్థ సమస్యలు అనగా ఇచ్చి పుచ్చుకొను సమస్యలు అయినను, వ్యాపారానికి చెందినవైనను, కుటుంబ వివాదములైనను ప్రతి సమస్య నేరుగా లేదా పరోక్షముగా ఆర్థిక లావా దేవీల సమస్యగా మారిపోవును. హక్ మెహర్ చెల్లించుట కావచ్చును, సామాగ్రి

ఇచ్చు లేదా భార్యాభర్తల వివాదములో కావచ్చును. ప్రతి సమస్య ఆర్థిక సమస్యలుగా మారిపోవును. వెసులుబాటు ఇచ్చే సూత్రము ప్రతి చోట కొంత మేరకు తప్పక అవసరముండును. కుటుంబ సమస్యలలో నగదు చెల్లింపులు, లావాదేవీలలో నగదును అడుగుతారు. సంసార జీవితములో హక్ మెహర్ చెల్లించవలసి యుండును. భర్తపై నున్న ఒక అప్పు ఇది. ఇదే విధముగా ప్రత్యక్షముగా ఆర్థిక లావాదేవీల సమస్యలు కావచ్చును. న్యాయవ్యవస్థ పరిస్థితులను గమనించి కిస్తులు నిర్ణయించినచో కూడ ఎదుటి వ్యక్తి విమర్శించును. శాంతియుత సమాజము గురించి అహ్మదీయులమైన మనము ప్రపంచానికి చెప్పుచున్నప్పుడు మనము కూడ మన ప్రతి విషయములో, సమాజములో శాంతిని స్థాపించుటకు కృషి చేయవలెను.

పరస్పర హక్కులు చెల్లించుటలో విశ్వాసులు చురుకుగా యుండవలెను. కొన్ని సమస్యలలో హక్కు పొందేవారిని వెసులుబాటుకు మనము ఒప్పించినను హక్కు చెల్లించే వ్యక్తి వ్యవహారము సమస్యను ముగియనివ్వదు. మాతో మృదువుగా వ్యవహరించడం లేదనే ఫిర్యాదు కూడ చేయుదురు. సత్సమాజము ఎలా స్థాపించబడవలెనోనని తెలిపే ఆంహ్రజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కొన్ని ఆదేశములను ఇప్పుడు ప్రవేశపెట్టెదను. పరస్పర సమస్యలలో వెసులుబాటు కల్పించే వ్యక్తి పట్ల దుఆ చేయుచు వారిట్లనిరి. వ్యాపారము చేయుచున్నప్పుడు, అప్పును తిరిగి అడిగేటప్పుడు వెసులుబాటు కల్పించే వ్యక్తిని అల్లాహ్ తఆలా కరుణించుగాక! సౌకర్యములు కల్పించే వారికి శుభవార్తనందించుచు, ఇతరులకు ఆసక్తి కలిగించుచు వారిట్లు తెలిపిరి. వ్యాపారము చేసేటప్పుడు, అప్పు ఇచ్చేటప్పుడు, అప్పును తిరిగి అడిగేటప్పుడు వెసులుబాటు కల్పించే ఒక వ్యక్తిని అల్లాహ్ తఆలా స్వర్గములోకి పంపెను. మరో కథనములో ఇట్లు గలదు. విపత్కర స్థితిలో యున్న రుణగ్రహీతునికి చెల్లింపులో గడువు ఇచ్చిన లేదా క్షమించిన వ్యక్తికి అల్లాహ్ తఆలా నీడ తప్ప మరే నీడలేని ప్రళయ దినమున అల్లాహ్ తఆలా తన ఆస్థానము క్రింద నీడ కల్పించును.

వారు సల్లల్లాహు అలైహి వసల్లం మరల ఇట్లనిరి. ఒక వ్యాపారి ప్రజలకు అప్పులు ఇచ్చేవాడు. ఇబ్బందికర పరిస్థితిని ఎదుర్కొనే వ్యక్తిని చూచినప్పుడు అతన్ని క్షమించమని, తద్వారా అల్లాహ్ తఆలా మహుశా మనలను కూడ క్షమించునని తన సిబ్బందికి చెప్పేవాడు. అతని ఈ వ్యవహారము వలన అల్లాహ్ తఆలా అతన్ని క్షమించెనని వారు తెలిపిరి. వివాదములు, కలహాలు, న్యాయస్థానములలో సమయము వృధా అయ్యే, నగదు ఖర్చు చేసే బదులు స్థోమత యున్నవారు సాధ్యమైనంత వరకు సౌకర్యము కల్పించవలెను. అప్పులు ఇచ్చేవారు, హక్కులు పొందేవారు ఈ సౌకర్యములు కల్పించెవలెనని మాత్రమే ఇస్లాం సూచించక ఇస్లాం ఎటువంటి సమాజమును స్థాపించుననగా ప్రతి వ్యక్తికి అతని బాధ్యతలను సూచించును. తద్వారా మనసులలో గల ద్వేషములు దూరమై శాంతి ఏర్పడును. అందుకే హక్కు చెల్లించేవారిని కూడ గట్టిగా ఆదేశించెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం నిబంధనలలో అశాంతి నుండి దూరముండుటకు ప్రయత్నించెదననే ఒక నిబంధన కూడ గలదు. దీని గురించి కూడ ఆంహ్రజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మనలను ఆదేశించారు. ఒక కథనములో ఇట్లు గలదు. వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ధనికుడు అప్పు చెల్లించుటలో తాత్సారం చేయుట దౌర్జన్యమనబడును. తాత్సారం చేసే వ్యక్తిని వెంబడించవలెనని మీలో ఎవరికైనా చెప్పబడినచో వెంబడించవలెను. అతనితో బలవంతముగా ఇతరుల హక్కులు ఇప్పించవలెను, అప్పు చెల్లింపజేయవలెను. అతనికి స్థోమతి యున్నందున ఇక్కడ ఎలాంటి సడలింపు లేదా వెసులుబాటు అవసరం లేదు. ఆంహ్రజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరో చోట ఇట్లనిరి. అప్పు చెల్లించే వ్యక్తి తాత్సారము చేయునందున అతని అగౌరవము, శిక్షను ధర్మబద్ధం చేయును. హక్కులు హరించే ఇటువంటి వారు సహకరించనిచో జమాఅత్ వ్యవస్థ వారిని శిక్షించవలెను. న్యాయవ్యవస్థ తీర్పులను పాటించని వారికి, హక్కులు హరించేవారికి శిక్ష లభించినప్పుడు మాతో మృదువుగా వ్యవహరించలేదని గగ్గోలు పెట్టకూడదు. ఇతన్ని శిక్షించే హక్కు అల్లహ్ తఆలా ప్రవక్త జమాఅత్ వ్యవస్థకు కల్పించెను. దేశ చట్టము కూడ ఇటువంటి వారిని శిక్షించును. ఎంతో హెచ్చరించు, భయపెట్టు మరో ఆదేశము గలదు. తిరిగి చెల్లించే ఉద్దేశముతో నగదు తీసుకున్న, అప్పు తీసుకున్న వ్యక్తి తరపున అల్లాహ్ తఆలా తిరిగి చెల్లింపజేయును. కాని నగదు స్వాహా చేసే లేదా హరించే ఉద్దేశముతో తీసుకున్న వ్యక్తి నగదును అల్లాహ్ తఆలా హరింపజేయును. సదుద్దేశమున్నచో అల్లాహ్ తఆలా

వసతులు, మార్గములను పుట్టించును. లేదా అప్పు ఇచ్చిన వ్యక్తి హృదయములో సడలింపు ఆలోచన కలిగించును. కాని అతనికి సదుద్దేశము లేనిచో అల్లాహ్ తఆలా అతన్ని శిక్షించును. అప్పు చెల్లించేంత ఆస్తులు లేదా నగదు లేని రుణము చెల్లించని వ్యక్తి అంత్యక్రియ ప్రార్థన సాధారణంగా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చదివేవారు కాదు. అప్పుల నుండి దూరముండుటకు కూడ ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దుఆ చేసేవారు. ఇంతటితో ఆగక అప్పును అవిశ్వాసముతో వారు జోడించిరి. మరో కథనములో ఇట్లు గలదు. అనుచరులు ఇట్లనిరి. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి ఇట్లు అనగా నేను విన్నాను. అవిశ్వాసము, అప్పు నుండి నేను అల్లాహ్ తఆలా శరణము కోరుచున్నాను. ఒక వ్యక్తి ఇట్లు వేడుకొనెను. ఓ అల్లాహ్ ప్రవక్త! అప్పు అవిశ్వాసముతో జోడించబడునా ? అందుకు అవునని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బదులిచ్చిరి. కనుక శరణము యాచించవలెను. అప్పులు తీసుకునే వారు కూడ సాధ్యమైనంత వరకు జాగ్రత్త పాటించవలెను. తీసుకున్నచో చెల్లించుటకు చింతించవలెను. జమాఅత్ సభ్యులు ఇటువైపు అధిక శ్రద్ధ చూపవలసిన అవసరమున్నది. అప్పులు చెల్లించుట గురించి హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ రజియల్లాహు అన్హు ఒక ఉపాయము సూచించిరి. అప్పుల గురించి చాలా మంది వ్రాస్తారు. రుణగ్రహీతలు దీనిని పాటించవలెను. వారిట్లనిరి. **ఒకటి:** ఇస్తిఘ్ఫార్ అధికంగా చదవవలెను. **రెండవది:** వృధా ఖర్చులు చేయకూడదు. వృదా ఖర్చులు పెడుచు, కోరికలను పెంచుకొంటూ చాలా మంది వృధా ఖర్చులు చేస్తారు. **మూడవది:** ఒక్క పైస లభించినా రుణము చెల్లించవలెను. కొందరు ఉత్సాహములో అప్పులు తీసుకుంటారు. అది వృధా ఖర్చగును. వ్యక్తి ఒకసారి అప్పు తీసుకున్నచో అందులో మునిగిపోతుండును. కనుక ఈ వృధా ఖర్చుల నుండి దూరముండవలెను. ఎలాంటి అనుభవం లేకున్నా చాలా మంది వ్యాపారము మొదలు పెడుతారు. నవయువకులై వ్యాపారము పేరున ప్రజల నుండి నగదు తీసుకుంటారు. అనుభవం లేనందున వ్యాపారము నష్టపోవును. తాము స్వయముగా నష్టపోయి ప్రజల డబ్బులు కూడ ముంచి వేస్తారు. ఇటువంటి వారు కూడ సావధానులై యుండవలెను. ఇచ్చేవారు కూడ తరువాత ఫిర్యాదులు చేసే, వాజ్యములు వేసే బదులు ముందుగానే ఆలోచించి అప్పులివ్వవలెను. ఒక శాంతియుత సమాజమును మనలో శాశ్వతంగా స్థాపించుటకు ఇటువంటి విషయముల నుండి మనము దూరముండవలెను.

వాస్తవరూపంలో మనము మన జీవితములో విశ్వాసభరిత పద్ధతిని కల్పించుకొనుటకు అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించుగాక! మనము ఒక శాంతియుత సమాజమును ఏర్పాటు చేయువారమగుదుము గాక! హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం మనతో ఆశించిన, పవిత్ర ఖుర్ఆన్‌లో ప్రస్తావించబడిన, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సూచించిన ప్రవర్తనల గొప్ప, ఉన్నత విలువలను మనము పాటించు వారమగుదుము గాక! (ఆమీన్)

☆☆☆

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Hafiz Syed Rasool Niyaz, Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

To,

.................................................................

.................................................................

.................................................................